1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

సంపుటి : 03 సంచిక : 170
శనివారం 27 జూన్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.



# కార్యకర్తే తెదేపాకు అధినేత

(షణ్ముఖ వెలుగు, కర్నూలు,జూన్ 26)

తెదేపాకు కార్యకర్తే అధినేత అని, వారి అభివృద్ధి, సంక్షేమానికి అగ్రప్రాధాన్యం ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గంలో పార్టీ శ్రేణులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "తెదేపాలోని అన్ని స్థాయిల నాయకులూ కార్యకర్తలకు గౌరవం ఇవ్వాలి. పార్టీలో అన్ని సామాజికవర్గాల వారికి సముచిత ప్రాధాన్యం, గౌరవం, గుర్తింపు ఉంటాయి. మంత్రాలయం నియోజకవర్గంలో అత్యధికులు బీసీలే ఉన్నారని నేను బీసీ సామాజికవర్గానికి చెందిన రాఘవేంద్రరెడ్డికి టికెట్ ఇస్తే గెలిపించుకోకపోతే ఎలా? మంత్రాలయం బీసీలకు కంచుకోట. మీ హక్కును మీరు కాపాడుకోలేకపోతే ఎలా? కురువ సామాజికవర్గానికి చెందిన బస్తిపాటి నాగరాజుకు ఎంపీ టికెట్ ఇస్తే ఆయన గెలిచారు. పత్తికొండలో గౌడ, కోడుమూరులో ఎస్సీలకు టికెట్లు ఇచ్చాం. భాజపా కూడా ఆదోని టికెట్‌ను బీసీకే కేటాయించింది. పాలనలో అన్ని సామాజికవర్గాలనూ భాగస్వాములను చేయాలనే అందరికీ టికెట్లిచ్చాం. 2029లో రాఘవేంద్రరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి మీ సత్తా చాటాలి" అని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు సరిగా అందుతున్నాయా? ప్రజల సమస్యలను పార్టీపరంగా ఎంతవరకు పరిష్కరించగలమనే అంశాలను ఆలోచించాలని చంద్రబాబు సూచించారు. 'ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి. మళ్లీ మళ్లీ తెదేపానే గెలవాలి. ముందుగా నా దేశం నా బాధ్యత... తర్వాత నా తెలుగుదేశం నా బాధ్యత అని గుర్తుంచుకోవాలి. అప్పుడే తెదేపాకు ఓటమి అనేది ఉండదు' అని పేర్కొన్నారు.




**వారికి తగిన గౌరవం ఇచ్చేలా ఏర్పాటుచేస్తా :** క్షేత్రస్థాయి సమస్యలపై సమగ్ర అవగాహన ఉండే యూనిట్ ఇన్‌ఛార్జులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, ఇతర నాయకులు అధికారుల దగ్గరకు వెళ్తే వారికి తగిన గౌరవం ఇచ్చేలా ఏర్పాటుచేస్తానని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. కార్యకర్తలకు రూ.5 లక్షల ప్రమాదబీమాతో పాటు ఆరోగ్యబీమా కూడా అందుబాటులోకి తెస్తామని ప్రకటించారు.'ఎన్ని పనులున్నా రోజుకు రెండుమూడు గంటలు కార్యకర్తలకే కేటాయిస్తున్నా. వారితో గడిపితే నాకెంతో ఉత్సాహం, శక్తి వస్తాయి. ఐదేళ్లలో ఒక్కో కుటుంబానికి రూ.9లక్షల దాకా ఆర్థిక లబ్ధి చేకూరుతుంది' అని పేర్కొన్నారు.

# 'సిందూర్'లో అమరులైంది వీరే.. అధికారికంగా ప్రకటించిన కేంద్రం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, జూన్ 26)

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా గతేడాది పాకిస్థాన్‌పై జరిపిన 'ఆపరేషన్ సిందూర్ 'లో మన దేశం కొంతమంది వీరజవాన్లను కోల్పోయింది. దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన ఆ అమరవీరుల పేర్లను కేంద్రం ఇప్పుడు అధికారికంగా ప్రకటించింది. వారి పేర్లను నేషనల్ వార్ మెమోరియల్ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చింది. ఈ ఆపరేషన్‌లో ప్రాణాలు కోల్పోయిన జవాన్ల పేర్లను కేంద్రం వెల్లడించడం ఇదే తొలిసారి. 'ఆపరేషన్ సిందూర్'లో ఐదుగురు ఆర్మీ అధికారులతో పాటు ఓ అగ్నివీర్ దేశం కోసం పోరాడుతూ వీరమరణం పొందారు. వీరి పేర్లను దేశ రాజధాని దిల్లీలోని ఇండియా గేట్ సర్కిల్‌లో ఉన్న జాతీయ యుద్ధ స్మారకం వద్ద ప్రత్యేక శిలాఫలకంపై శాశ్వతంగా చెక్కనున్నారు. ఆ అమరుల వివరాలు ఇలా..

సుబేదార్ మేజర్ పవన్ కుమార్ – 10 ఇన్‌ఫాంట్రీ బ్రిగేడ్ హెడ్‌క్వార్టర్స్

రైఫిల్‌మ్యాన్ సునీల్ కుమార్ – జమ్మూకశ్మీర్ లైట్ ఇన్‌ఫాంట్రీ రెజిమెంట్‌కు చెందిన 4వ బెటాలియన్

లాన్స్ నాయక్ దినేశ్ కుమార్ – 5 ఫీల్డ్ రెజిమెంట్

హవల్దార్ సునీల్ కుమార్ సింగ్ – 237 ఫీల్డ్ వర్క్‌షాప్

సార్జెంట్ సురేంద్ర కుమార్ – ఎయిర్‌ఫోర్స్ 39వ వింగ్

అగ్నివీర్ మురళీ నాయక్ – 851 లైట్ రెజిమెంట్

వీరిలో రైఫిల్‌మ్యాన్ సునీల్ కుమార్‌ను కేంద్రం మరణానంతరం మూడో అత్యున్నత యుద్ధ పురస్కారమైన 'వీర చక్ర'తో సత్కరించింది. ఇక, సార్జెంట్ సురేంద్ర కుమార్‌ను 'వాయు మెడల్'తో గౌరవించింది. ▶మిగతా 5లో

# 'ఫ్రైడే – డ్రైడే' రాష్ట్ర వ్యాప్తంగా పకడ్బందీగా అమలు చేయాలి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 26)

వర్షాకాలం నేపథ్యంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులను ఆదేశించారు. తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, దోమల నియంత్రణ చర్యలపై పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, కమిషనర్ కృష్ణతేజ ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడారు.ప్రజారోగ్య పరిరక్షణను ప్రతి గ్రామ పంచాయతీ ▶మిగతా 5లో

# ఘనంగా ప్రారంభమైన రొట్టెల పండుగ..

## ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి నారాయణ



నెల్లూరు బారాషహీద్ దర్గా వద్ద ప్రారంభమైన రొట్టెల పండుగ

అందరూ సుఖంగా ఉండాలని సంకల్పించి రొట్టెను పట్టుకున్నానన్న మంత్రి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 26)

నెల్లూరు జిల్లాలోని ప్రసిద్ధ బారాషహీద్ దర్గా వద్ద రొట్టెల పండుగ ఘనంగా మొదలైంది. మంత్రి నారాయణ ఈ రొట్టెల పండుగ ఏర్పాట్లను సమీక్షించారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌ను కూడా ఆయన పరిశీలించారు. అనంతరం స్వర్ణాల చెరువులో రొట్టెను వదిలి, ఆపై పట్టుకున్నారు. ఆ తర్వాత దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ▶ 5లో

# రాజధాని ప్రాంతంలో డ్రోన్ డెలివరీ నెట్‌వర్క్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 26)

రాజధాని ప్రాంతమైన అమరావతి అంతటా డ్రోన్ డెలివరీ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసేలా.. ఎయిర్ బౌండ్ సంస్థతో, ఏపీ డ్రోన్ కార్పొరేషన్ అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. గురువారం దిల్లీలోని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు సమక్షంలో ఏపీ డ్రోన్ కార్పొ రేషన్ ఎండీ గీతాంజలి శర్మ, ఎయిర్‌బౌండ్ వ్యవస్థా పకుడు నమన్ పుష్ప్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. అమరావతి, విజయవాడ, గుంటూరులను కలుపుతూ డ్రోన్ కార్యకలాపాలు ప్రారంభించేం దుకు, ఎయిర్‌బౌండ్ సంస్థ లాజిస్టిక్స్, ఈ–కామర్స్, హెల్త్‌కేర్ రంగాల్లోని భాగస్వాములతో కలిసి పనిచేయనుంది. వచ్చే ఏడాది రోజుకు 10 వేల డ్రోన్ ఫ్లైట్స్ నిర్వహించే లక్ష్యంతో ఏపీ డ్రోన్ కార్పొ‌ేషన్ పనిచేస్తుంది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ స్వదేశీ సంస్థతో భాగస్వామ్యం కుదుర్చుకుని, అతిపెద్ద డ్రోన్ డెలివరీ నెట్‌వర్క్‌ను నిర్మించనున్నామని తెలిపారు. దీనివల్ల కనెక్టివిటీతోపాటు ఉద్యోగాలను కల్పించ వచ్చని ఏపీ నిరూపించనుందన్నారు. ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఛైర్మన్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ ఎయిర్‌బౌండ్ సంస్థ ఒక కొత్త ▶మిగతా 5లో

# ఆసుపత్రిలో ముద్రగడను పరామర్శించిన బొత్స, తోట త్రిమూర్తులు



కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధ పడుతున్న ముద్రగడ

హైదరాబాద్ లోని సింధు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైసీపీ నేత

త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన బొత్స, తోట త్రిమూర్తులు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 26)

మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం తీవ్ర అనారోగ్యంతో హైదరాబాద్ హైటెక్ సిటీలోని సింధు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంగతి తెలిసిందే. కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం వైద్యుల సత్వర పర్యవేక్షణలో ఆయనకు చికిత్స కొనసాగుతోంది. ఈ వార్త తెలియగానే పలువురు వైసీపీ సీనియర్ నేతలు ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఏపీ శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, ▶మిగతా 5లో

# పంచాయతీరాజ్ శాఖలో ప్రమోషన్ల పండగ..

- కీలక ఆదేశాలు జారీ చేసిన పవన్
- పంచాయతీ రాజ్‌శాఖలో మరోసారి ప్రమోషన్లు
- 42 మంది ఎంపీడీవోలకు డీడీవోలుగా పదోన్నతులు
- కూటమి ప్రభుత్వం వచ్చాక 10 వేల మందికి ప్రమోషన్లు
- వర్షాకాలంపై అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ సమీక్ష
- సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 26)

ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆ శాఖ అధికారులకు మరో తీపికబురు అందించారు. తాజాగా 42 మంది మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు (ఎంపీడీవోలు), డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లుగా (డీడీవోలు) పదోన్నతులు కల్పించే ప్రక్రియకు పచ్చజెండా ఊపారు. ఇందుకు సంబంధించిన సీనియారిటీ జాబితాను డిపార్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటీ (డీపీసీ) ఆమోదించింది. దీంతో త్వరలోనే వీరందరూ ఉన్నత హోదాలో బాధ్యతలుచేపట్టనున్నారు.



# పర్యాటకరంగ అభివృద్ధికి ప్రణాళికలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 26)

స్వల్ప, దీర్ఘకాలిక ప్రణాళికలతో పర్యాటకరంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. టూర్ ఆపరేటర్లు, ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధులతో త్వరలో సమావేశం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. సచివాలయంలో మంత్రి దుర్గేశ్‌ను ఛాంబర్స్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధులు గురువారం కలిశారు. రాష్ట్రంలో పర్యాటకరంగం బలోపేతానికి, పెట్టుబడుల ఆకర్షణకు సంబంధించిన సూచనలతో కూడిన వినతిపత్రం అందజేశారు. పర్యాటక ప్రాజెక్టులకు భూముల కేటాయింపు, బీచ్ షాక్స్ విధానం తదితర నిర్ణయాలు పర్యాటకరంగ పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని రెట్టింపు చేశాయని చెప్పారు. ?యు జాడెక్స్ ఇన్నోవేషన్ వ్యవస్థాపకులు దివ్య కొనకళ్ల, సహ వ్యవస్థాపకులు ▶మిగతా 5లో

# 2.0తో ఎరువుల బ్లాక్ మార్కెట్‌కు చెక్: అచ్చెన్నాయుడు

కొత్త విధానం ద్వారా ఇప్పటి వరకు 2.97 లక్షల మంది రైతులకు ఎరువులు పంపిణీ చేశామన్న అచ్చెన్న

అర్హులైన ప్రతి రైతుకు సమాన అవకాశం కల్పిస్తున్నామని వెల్లడి

టమాటా ధరలు పడిపోయాయనే ప్రచారంలో నిజం లేదన్న మంత్రి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూన్ 26)

రాష్ట్రంలో ఎరువుల పంపిణీని పూర్తి పారదర్శకంగా మార్చడమే లక్ష్యంగా తెచ్చిన పోర్టల్ ద్వారా ఎరువుల అక్రమ మళ్లింపులకు, బ్లాక్ మార్కెట్‌కు పూర్తిగా అడ్డుకట్ట వేస్తున్నామని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆయన, కొత్త విధానం ద్వారా ఇప్పటివరకు ఏకంగా 2.97 లక్షల మంది నిజమైన రైతులకు నేరుగా ఎరువులను పంపిణీ చేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిన నివేదికల ప్రకారం.. ఇప్పటివరకు 48,588 మెట్రిక్ టన్నుల యూరియా, అలాగే 12,874 మెట్రిక్ టన్నుల డీఏపీ పంపిణీ అయిందన్నారు. రైతులు సాగు చేసే పంట, వారి భూమి విస్తీర్ణం ఆధారంగా ఆన్‌లైన్ లో అవసరమైన మేరకే ఎరువులను సరఫరా చేస్తున్నట్లు చెప్పారు.

ఎరువుల నిల్వలు ఎక్కడెక్కడ ఎంత ఉన్నాయి? సరఫరా ఎలా జరుగుతోంది? అనే విషయాలపై రియల్–టైమ్ పర్యవేక్షణ జరుగుతోందని అచ్చెన్నాయుడు తెలిపారు. కౌలు రైతులతో సహా అర్హులైన ప్రతి ఒక్క రైతుకూ సమాన ▶మిగతా 5లో


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
27.06.26 శనివారం


# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా అందరం కృషి చేయాలి

## రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)**

డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా అందరం కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగ వ్యతిరేక దినం సందర్భంగా జిల్లా దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రకాశం భవనం నుంచి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వరకు 'నషా ముక్తి భారత్ అభియాన్' పేరుతో సుమారు 1000 మందితో అవగాహన ర్యాలీ జరిగింది. మంత్రితో పాటు కలెక్టర్ పి రాజాబాబు, జిల్లా నోడల్ ఆఫీసర్ కుమార్ రాజా, ఉన్నతాధికారులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. మంత్రి, కలెక్టర్ జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కుటుంబంలో ఎవరైనా మత్తు పదార్థాలకు బానిస అయితే మొత్తం కుటుంబం చిన్నాభిన్నం అవుతుందన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం డ్రగ్స్ రవాణా, వినియోగం, గంజాయి సాగుపై ఉక్కు పాదం మోపిందన్నారు. దీనికోసం ప్రత్యేకంగా ' ఈగల్ ' వ్యవస్థను తీసుకువచ్చింది అన్నారు. ఈ విషయంలో పొరుగు రాష్ట్రాలకు కూడా ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలిచిందన్నారు. 'ఆపరేషన్ చైతన్యం' పేరుతో మన్యం జిల్లాలలో గంజాయి సాగు లేకుండా చేశామన్నారు. ఆ ప్రాంతంలోని రైతులకు వేరే పంటలు సాగు చేసేలా చైతన్యం కల్పించామన్నారు. ఒకవైపు సాగు, రవాణాను అడ్డుకోవడంతోపాటు డ్రగ్స్ వినియోగం వలన కలిగే అనర్థాలపై పాఠశాలలు, కాలేజీలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి జిల్లాలోనూ ఒక డ్రగ్స్ డి-అడిక్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేసామన్నారు. నాలుగు ప్రధానమైన సబ్ జైళ్లలో కూడా ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాదకద్రవ్యాల సాగు, వినియోగాన్ని ప్రోత్సహిస్తున్న వారి ఆస్తులను ప్రభుత్వం సీజ్ చేసిందని గుర్తు చేశారు. ఇప్పటివరకు దాదాపు 17 కోట్ల రూపాయలకు పైగా ఆస్తులను ఈ విధంగా సీజ్ చేసిందన్నారు. ఇలాంటి చర్యల ద్వారా యువత చెడు దారి పట్టకుండా ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడితే వ్యక్తిగతంగా, కుటుంబపరంగా, సామాజికంగా నష్టపోవాల్సి ఉంటుందన్నారు. ఈ విషయాలపై గత వారం రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. డ్రగ్స్ కు అలవాటు పడిన వారికి వాటి నుంచి విముక్తి కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని, ప్రజలందరూ కూడా డ్రగ్స్ రహిత సమాజ ఆవిష్కరణ కోసం తమ వంతు బాధ్యత నిర్వహించాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.

**సెల్ఫ్ పోలీసింగ్ ముఖ్యం : కలెక్టర్**

కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగానికి ప్రజలందరూ దూరంగా ఉండాలని సూచించారు. యువత సరదా కోసం అటూ వీటిని అలవాటు చేసుకుంటే భవిష్యత్తు మొత్తం అంధకారం అవుతుందన్నారు. వీటిని సేవించడం ద్వారా మానసిక అసమతుల్యతకు గురై నేరాలకు పాల్పడుతున్న సందర్భాలు ఉన్నాయన్నారు. నేడు జైళ్లలో ఉన్న యువతలో ఎక్కువమంది వీటి ప్రభావానికి గురైన వారేనని ఆయన పేర్కొన్నారు. స్కూల్, కాలేజీలకు వెళుతున్న తమ బిడ్డలు ఏమి చేస్తున్నారో తల్లిదండ్రులందరూ కూడా గమనిస్తూ ఉండాలని కలెక్టర్ సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీల్లోని విద్యార్థుల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని (తరువాయి 4లో...)

# నేడే ముంపు గ్రామ ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా

రూ.300 కోట్ల రూపాయలు నిర్వాసితులకు చెక్కులు పంపిణీ

హర్షం వ్యక్తం చేస్తున్న వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులు

నిర్వాసితులకు రూ.905 కోట్లు ఇవ్వటం కీలక ఘట్టం



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 26)**

వెలిగొండ నిర్వాసితుల కోసం రూ.905.56 కోట్లు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకోవటం కీలకఘట్టంగా నిలిచిపోతోంది. ఈనెల 27న సీఎం చంద్రబాబు దోర్నాల మండలం గంటవానిపల్లి వద్ద నిర్వాసితుల పరిహారం విడుదల చేసి కొందరికి ఆయన చేతుల మీదుగా అందజేస్తారు. మిగిలిన వారికందరికీ వారి ఖాతాల్లో నగదు జమ అవుతుంది. వెలిగొండ ప్రాజెక్ట్ నీరు నింపే రిజర్వాయర్ల కోసం కాకర్ల, సుంకేసుల, గొట్టిపడియ వద్ద ఉన్న గ్యాప్లను పూడ్చి డ్యాంల నిర్మాణం పూర్తి చేస్తారు. వీటి పరిధిలో మొత్తం 11 గ్రామాల్లో దాదాపు 7270 నిర్వాసిత కుటుంబాలున్నాయి. ఇప్పటికే దాదాపు రూ.80 కోట్ల పరిహారం బి ల్లులు ఆన్లైన్లో అప్లోడ్ చేసిన అధికారులు 27న సీఎం చేతులమీదుగా తొలివి డత రూ.300 కోట్లు అప్లోడ్ చేసి సభ ముగిసేలోగా నిర్వాసితుల ఖాతాల్లో నగదు చేరేలా వివరాలు నమోదు చేస్తున్నారు. ఇంతటి యజ్ఞంలా జరుగుతున్న వెలిగొండ పనులను చూసిన ప్రజలు కచ్చితంగా వెలిగొండ పూర్తవుతుందని, అందులోనూ నీరు వచ్చే గడువు చేరువలోనే ఉందనే నమ్మకాన్ని వ్యక్తపరుస్తున్నారు.

**నిర్వాసితుల్లో ఆనందం.....**

వారంతా వెలిగొండ నిర్వాసితులు. లక్షలాది మంది ప్రజల క్షేమం కోసం ఎంతో కాలంగా నివాసముంటున్న ఇళ్లు, భూములు, చివరకు గ్రామాలనే వదిలేసుకున్న త్యాగధనులు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వం తమకు (తరువాయి 4లో...)

# నేడు జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



పూర్తయిన ఏర్పాట్లు

పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ, మంత్రి, ఎమ్మెల్యేలు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 26)**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు మార్కాపురం జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో యంత్రాంగం పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసింది. వెలిగొండ నిర్వాసితులకు పరిహారం పంపిణీ, కృష్ణంశెట్టిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్ ప్రారంభంతో పాటు పలు కార్యక్రమాల్లో సీఎం పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రి ఆవరణ, హెలిప్యాడ్, ప్రజావేదిక, కార్యకర్తల సమావేశ ప్రాంగణాన్ని ఎర్రగొండపాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు శుక్రవారం పరిశీలించారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చేయాల్సిన ఏర్పాట్ల పై ఆయా శాఖల అధికారులతో చర్చించారు. అంతా సమన్వయంతో వ్యవహరించి సీఎం పర్యటనను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఫీడర్ కెనాల్ వద్ద ఏర్పాట్లను రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పరిశీలించారు.

**బందోబస్తు పరిశీలన...**సీఎం పర్యటన బందోబస్తు, భద్రతా ఏర్పాట్లపై ఇన్చార్జి ఎస్పీ హర్షవర్ధన్ రాజు సమీక్షించారు. హెలిప్యాడ్ నుంచి పీహెచ్సీ, ప్రజావేదిక వద్దకు వచ్చే రూట్ మ్యాప్ను పరిశీలించారు. సమీపంలో రైల్వే ట్రాక్ ఉన్నందున తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి సూచనలు చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధుల వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ చిక్కులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఎస్ఎస్ డీఎస్పీ శివపోతురాజు, మార్కాపురం, కందుకూరు డీఎస్పీలు నాగరాజు, బాలసుబ్రహ్మణ్యం, సీఐలు పాల్గొన్నారు. గిద్దలూరు, వెలిగొండలో 1400 మందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. శుక్రవారం ట్రయల్ రన్ నిర్వహిస్తామన్నారు.

(తరువాయి 5లో...)

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు

బందోబస్తు సమర్థవంతంగా నిర్వర్తించేందుకు

పోలీసు అధికారులు, సిబ్బందికి బ్రీఫింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీ

బందోబస్తు నిర్వహించే సమయంలో

విధులు పట్ల పోలీస్ సిబ్బంది అప్రమత్తతో ఉండాలి

జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు



**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జూన్ 26)**

ఈ నెల 27వ తేదీ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం జిల్లాలోని గిద్దలూరు మండలం, క్రిష్టం శెట్టిపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంజీవిని డిజిటల్ నర్వ్ సెంటర్ ను ప్రారంభించునున్న నేపథ్యంలో శనివారం గిద్దలూరులో జిల్లా ఎస్పీ బందోబస్తు విధులలో పాల్గొనబోయే పోలీసు అధికారులతో బ్రీఫింగ్ సమావేశాన్ని నిర్వహించి బందోబస్తు విధుల పై దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసే వరకు బందోబస్తు (తరువాయి 4లో...)



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జూన్ 26)**

అద్దంకి పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా రూ.101 కోట్లతో సమగ్ర మంచినీటి పథకం చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేసింది. ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ సహకారంతో అమలు కానున్న ఈ ప్రాజెక్టుకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. సంతమాగులూరు క్యాంపు కార్యాలయంలో అద్దంకి మున్సిపల్, హౌసింగ్ అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. తమ్మవరం నుంచి అద్దంకి పట్టణానికి తాగునీటిని తరలించే విధంగా ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్టు కింద పట్టణంలోని సుమారు 5 వేల గృహాలకు కొత్త నీటి కనెక్షన్లు ఇవ్వడంతో పాటు 85 కిలోమీటర్ల మేర పంపిణీ పైప్‌లైన్ ఏర్పాటు చేయనున్నారు. పట్టణ భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాజెక్టును రూపొందించినట్లు మంత్రి తెలిపారు.

**గృహ నిర్మాణాలకు వేగం :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0 కింద అద్దంకిలో 7,383 గృహాలు మంజూరయ్యాయని, వాటిలో 4,039 గృహాలు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. మరో 2,769 గృహాలు వివిధ దశల్లో ఉండగా, వాటి నిర్మాణానికి అవసరమైన నిధులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. పిఎంఏవై 2.0 కింద అద్దంకి మున్సిపాలిటీలో 177 గృహాలు మంజూరయ్యాయి. వాటిలో 83 గృహాలు నిర్మాణ దశలో ఉండగా, 94 గృహాల పనులు ఇంకా ప్రారంభం కాలేదు. ఒక్కో ఇంటికి రూ.2.50 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. అదనంగా మరో 143 గృహాల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించగా, త్వరలోనే ఆమోదం లభించే అవకాశం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 5,283 మంది అర్హులను గుర్తించి గ్రామసభల ఆమోదం అనంతరం ఆగస్టులో గృహాలు మంజూరు చేసే ప్రక్రియ చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు.

# రూ.101 కోట్లతో అద్దంకికి తాగునీటి పథకం

రూ.101 కోట్లతో అద్దంకికి తాగునీటి పథకం

ఏఐఐబి సహకారంతో పనులకు టెండర్లు

5 వేల నీటి కనెక్షన్లు.. 85 కి.మీ. పంపిణీ పైప్‌లైన్

హౌసింగ్, మున్సిపల్ పనులపై మంత్రి గొట్టిపాటి సమీక్ష

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీ పత్రాలు అందజేసిన మంత్రి





షణ్ముఖ
వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


## మద్దలకట్ట సర్పం గుంటూ దానమయ్యకు నివాళి



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూన్ 26)

ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలు కిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న మద్దలకట్ట సర్పంచి గుంటూ దానమయ్య (చిరంజీవి) శుక్రవారం ఉదయం వారి స్వగ్రామంలో మృతి చెందారు. గుంటు దానమయ్యా (చిరంజీవి) మృతదేహానికి నివాళు లర్పించిన పెద్దరావీడు మండలం వైఎస్ఆర్సిపి నాయకులు జడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ వ్యక్తిగత సలహాదారుడు కోటి, పెద్దరావీడు మండల మాజీ సర్పంచులు ఏర్వ వెంకటేశ్వరరెడ్డి, పొందుగల వెంకట్‌రెడ్డి, ఆదినారాయణ, మాజీ సోషల్ మీడియా కన్వీనర్ లక్ష్మీరెడ్డి, వైడిపాడు బలుసు పాటినాగరాజు, మద్దలకట్ట వైసిపి నాయకులు ఏరువ వెంకటేశ్వర్‌రెడ్డి, దుద్యాల కోటిరెడ్డి, మూల శ్రీనివాస్‌రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌లో సమస్యలు విన్న ఎమ్మెల్యే







(షణ్ముఖ వెలుగు, చీరాల, జూన్ 26)

ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం శుక్రవారం చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 40కిపైగా అర్జీలు అందగా, వాటిలో ఇంటి నిర్మాణాలు, ఇంటి స్థలాల కోసం 18, పింఛన్ల కోసం 15, సీఎంఆర్ఎఫ్‌కు సంబంధించిన 2 ఫైళ్లు, ఇతర సమస్యలపై 5 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించే చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మాలకొండయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, చీరాల మండల అధ్యక్షుడు గంజి పురుషోత్తం, జనసేన నాయకుడు గూడూరు శివరాం ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు సురేష్, గోలి జగదీష్, బిందు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 28న రేపల్లె తాలుకా ఎపిజిఇఎ ఎన్నికలు

(షణ్ముఖ వెలుగు, రేపల్లె, జూన్ 26)

బాపట్ల జిల్లా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రేపల్లె తాలుకా ఎన్నికలు జూన్ 28న రేపల్లె కమ్యూనిటీ హాల్ నందు జరగనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బాపట్ల జిల్లా హాట్ హక్ కమిటీ చైర్మన్ జివివి రాఘవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ ప్రస్తుత కార్యవర్గం పదవీ కాలం ముగియటంతో ప్రస్తుతం ఎన్నికలు అనివార్యం అయినట్లు తెలిపారు. ఈ మేరకు ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించామని, ఈ ఎన్నికలకు ఎలక్షన్ ఆఫీసర్‌గా కె రోషయ్య, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్గా ఎన్‌పి పుల్లారావు వ్యవహరిస్తారని తెలిపారు.

ఎన్నికల షెడ్యూల్....

28 ఆదివారం 9 నుండి 11 వరకు నామినేషన్ల స్వీకరణ. 11నుండి 12 వరకు నామినేషన్ వెరిఫికేషన్, సాయంత్రం 1 వరకు ఉపసంహరణ. 1 నుండి 2 వరకు పోలింగ్ అదే రోజు కౌంటింగ్, గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించనున్నరని తెలిపారు. సదరు ఎన్నికల్లో మార్టూరు తాలూకా ప్రభుత్వ ఉద్యోగులు అందరూ పాల్గొనలని అయిన కోరారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా అందరం కృషి చేయాలి






సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. డ్రగ్స్ రహిత సమాజ ఆవిష్కరణ కోసం ప్రజలందరూ సహకరించాలని, సెల్ఫ్ పోలీసింగ్ ద్వారా ఆరోగ్యకర సమాజం ఏర్పడుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ చుట్టుపక్కల ఏమి జరుగుతుందో గమనిస్తూ ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. భావితరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వాల్సిన బాధ్యత మన అందరి పైనా ఉందన్నారు. ఈ దిశగా కలిసి రావాలని



ప్రజలను కోరారు. నోడల్ ఆఫీసర్ కుమార్ రాజా మాట్లాడుతూ కేవలం వారం రోజులు మాత్రమే కాకుండా నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ విజయ, డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డ్రగ్స్ నివారణకు శాఖలపరంగా తీసుకుంటున్న చర్యలు, వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మాధురి, దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సువార్త, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషా బేగం, ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, మెప్మా పీడీ విజయలక్ష్మి, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణయ్య, ఇతర అధికారులు, విద్యార్థులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఎదుట మానవహారంగా ఏర్పడి మాదక ద్రవ్యాలను స్వీకరించబోమని ప్రజలతో మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. ఆసుపత్రిలోని డ్రగ్స్ డి-అడిక్షన్ కేంద్రాన్ని మంత్రి, కలెక్టర్, ఇతర అధికారులు సందర్శించారు. అక్కడ చికిత్స పొందుతున్న వారితో మాట్లాడారు. ఈ వ్యసనం నుండి పూర్తిగా విముక్తి పొంది కుటుంబాలకు అండగా ఉండాలని బాధితులకు సూచించారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు







విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వారికి కేటాయించిన స్థలాలకు నిర్దేశించిన సమయానికి విధులకు హాజరు కావాలని సూచించారు. హెలిప్యాడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సభ వేదిక, వీఐపీ రూట్ బందోబస్తు, గ్యాలరీలు, మఖ్యంగా పార్కింగ్ ప్రదేశాలలో భద్రతాపరమైన అంశాల పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అవసరమైన చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని, ఎక్కడా అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సిబ్బంది తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. బయట నుండి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాలలోనే పార్కింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. సభ ప్రాంగణంలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎవరైనా తమ విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యమంత్రి పర్యటనకు వచ్చే ప్రజలు తమకు కేటాయించిన ప్రదేశాల్లోనే వాహనాలను నిలపాలని, అలాగే వెళ్లేటప్పుడు కూడా క్రమపద్ధతిలో వెళ్లాలని సూచించారు. అదేవిధంగా పోలీసు శాఖ సూచించిన నిబంధనలు మరియు సూచనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి మార్కాపురం జిల్లా పర్యటనకు పోలీస్ యంత్రాంగం పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేపట్టిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ బందోబస్తు నిమిత్తం ఇద్దరు ఏఎస్పీలు, ఏడు మంది డిఎస్పీలు, 32 మంది సీఐలు, 84 మంది ఎస్ఐలతో పాటు 829 మంది హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు, స్పెషల్ పార్టీ సిబ్బంది ఏఆర్ సిబ్బంది, ఏపిఎస్‌పి సిబ్బందిని కేటాయించామని జిల్లా ఎస్పీ తెలిపారు.

**ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించిన ఎస్పీ**

ముఖ్యమంత్రి కాన్వాయ్ ట్రయిల్ రన్ ను జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ భద్రతా ఏర్పాట్లను పరిశీలించి హెలిప్యాడ్ నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సభా వేదిక, కార్యకర్తల మీటింగ్ జరిగే ప్రాంతం వరకు నిర్వహించిన సియం కాన్వాయ్ ట్రయిల్ రన్‌ను పర్యవేక్షించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు తెలియ చేశారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ వచ్చేటప్పుడు బందోబస్త్ సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా స్పెషల్ పార్టీ, పోలీసు బృందాలు, పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని, కాన్వాయ్ ప్రారంభం నుంచి ముఖ్యమంత్రి కార్యక్రమం పూర్తయ్యేంత వరకూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా బాధ్యతాయుతంగా బందోబస్త్ విధులు నిర్వహిస్తూ సీఎం పర్యటనను విజయవంతంగా పూర్తి చేయాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట ఎస్ఎస్‌జి అడిషనల్ ఎస్పీ సిహెచ్ మల్లికార్జున, అడిషనల్ ఎస్పీ సిహెచ్ జీవి ప్రసాద్, ఏపీఎస్పీ ఏడవ బెటాలియన్ కమాండెంట్ ఏ మురళి, డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు ఉన్నారు.

## నేడు జిల్లాకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

జిల్లా అభివృద్ధికి ప్రతిపాదనలు

**కలెక్టర్ ఎం విజయ సునీత :** సీఎం పర్యటనకు పక్కాగా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ ఎం విజయసునీత తెలిపారు. గిద్దలూరులో ప్రజావేదికకు అయిదు వేల మందికి మాత్రమే అనుమతిచ్చారని అంతకు మూడు రెట్లు మంది వచ్చినా సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు





చేస్తున్నామన్నారు. కొత్తగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో వసతుల కల్పన, సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు

## రూ.101 కోట్లతో అద్దంకికి తాగునీటి పథకం





**రూ.కోటికి పైగా ఆర్థిక సాయం :** సమీక్షకు ముందు సంతమాగులూరు క్యాంపు కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులు, ఎల్ఓసీ పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 60 మంది లబ్ధిదారులకు రూ.44 లక్షలకు పైగా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయగా, 23 మందికి రూ.56 లక్షలకు పైగా విలువైన ఎల్ఓసీ పత్రాలు అందించారు.

**మంత్రికి కృతజ్ఞత తెలిపిన లబ్ధిదారులు :** అద్దంకి నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన వినతులపై విద్యుత్ శాఖ మంత్రి, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ ప్రత్యేక దృష్టి సారించారు. అద్దంకి పట్టణ పరిధిలోని సర్వే నంబర్ 1096లో ఉన్న 19 ఎకరాల 48 సెంట్ల భూమి 2015 నుంచి నిషేధిత భూముల జాబితాలో ఉండటంతో అక్కడ దశాబ్దకాలంగా నివాసం ఉంటున్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. తమ ఆస్తులపై హక్కులు పొందలేక పలువురు లబ్ధిదారులు మంత్రికి వినతి చేశారు. ఈ విషయాన్ని వెంటనే పరిశీలించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సంబంధిత రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఫలితంగా నిషేధిత జాబితా నుంచి సమస్య పరిష్కారమై, అర్హులైన కుటుంబాలకు హక్కు పత్రాలు అందజేశారు. దీంతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభించిందంటూ లబ్ధిదారులు శుక్రవారం మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు వెంటనే పరిశీలించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందేలా పనిచేయాలని సూచించారు.

## నేడే ముంపు గ్రామ ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ







ప్రకటించిన పరిహారం కోసం ఎదురు చూశారు. వారి నిరీక్షణకు కూటమి ప్రజా ప్రభుత్వం తెరదించింది. పరిహారంగా చెల్లించేందుకు అవసరమైన రూ.905.56 కోట్లను మంజూరు చేసింది. వాటిని నిర్వాసితుల కుటుంబాలకు శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందజేయనున్నారు. అందుకోసం ఆయన దోర్నాల మండలం గంటవానిపల్లికి వస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాసితుల్లో ఆనందం వెల్లివిరిస్తోంది....!

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### విద్యార్థులకు ఎక్సైజ్ శాఖ అవగాహన





**(షణ్ముఖ వెలుగు, కంభం, జూన్ 26)** ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కంభం ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ స్టేషన్ ఆధ్వర్యంలో వాసవి పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మార్కాపురం జిల్లా ప్రొహిబిషన్ , ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కంభం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్‌తో పాటు సిబ్బంది పాల్గొని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై వివరించారు. డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తిగత, కుటుంబ, సామాజిక జీవితాలపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు పడతాయని, ముఖ్యంగా విద్యార్థి దశలో వ్యసనానికి గురైతే విద్యాభ్యాసం, ఆరోగ్యం, భవిష్యత్తు అవకాశాలు దెబ్బతింటాయని తెలిపారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థుల పాత్ర కీలకమని, తాము డ్రగ్స్‌కు దూరంగా ఉండటమే కాకుండా ఇతరుల్లోనూ అవగాహన కల్పించాలని సూచించారు. అనుమానాస్పద మాదక ద్రవ్యాల కార్యకలాపాలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే ఎన్‌డిపిఎస్ చట్టం 1985 ప్రకారం మాదక ద్రవ్యాల తయారీ, నిల్వ, రవాణా, విక్రయం, కొనుగోలు, వినియోగం వంటి నేరాలకు కఠినమైన శిక్షలు ఉంటాయని విద్యార్థులకు వివరించారు. చివరగా ప్రతి విద్యార్థి మాదక ద్రవ్యాలకు ‘నో’ చెప్పాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకొని విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

## దారం శేషమ్మ దశదినకర్మకు హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూన్ 26)**

కందుకూరు పట్టణం బలిజపాలెంకు చెందిన దారం శేషమ్మ దశదినకర్మకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు. ఆమె కుమారుడు దారం కృష్ణను పరామర్శించారు. కందుకూరు పట్టణానికి చెందిన టిడిపి నేత చేబ్రోలు శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యానికి గురై ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, వార్డు అధ్యక్షుడు సిగా శ్రీను, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మొదటిపేజీ తరువాయి

## ‘సిందూర్’లో అమరులైంది వీరే.. అధికారికంగా ప్రకటించిన కేంద్రం

ఇక, వీరిలో మురళీ నాయక్ తెలుగు వ్యక్తి అన్న సంగతి తెలిసిందే. శ్రీసత్యసాయి జిల్లా కళ్లితండాకు చెందిన మురళీ.. 2022లో అగ్నివీర్‌గా ఎంపికై తొలుత పంజాబ్, అస్సాంల్లో పనిచేశారు. ‘ఆపరేషన్ సిందూర్’ సమయంలో జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లో విధులు నిర్వహిస్తూ పాక్‌తో జరిగిన ఎదురు కాల్పుల్లో అమరుడయ్యారు. 2025 ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ దాడికి ప్రతీకారంగా మే 7వ తేదీన పాకిస్థాన్‌లోని ఉగ్ర శిబిరాలపై భారత్ విరుచుకుపడింది.

## ‘ఫ్రైడే – డ్రైడే’ రాష్ట్ర వ్యాప్తంగా పకడ్బందీగా అమలు చేయాలి

అత్యంత ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని.. అన్ని పంచాయతీల్లోనూ బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్ బిళ్లలు తగిన మోతాదులో అందుబాటులో ఉంచాలని పవన్ ఆదేశించారు. ముఖ్యంగా వర్షపు నీరు, మురుగునీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవటం ద్వారా... దోమల వ్యాప్తిని కట్టడి చేయాలన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ, రోజు వారీ చెత్త సేకరణ శాస్త్రీయపద్ధతిలో నిర్వహించాలని, ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ‘ఫ్రైడే – డ్రైడే’ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా పకడ్బందీగా అమలు చేయాలని.. ప్రతి శుక్రవారం అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి మురుగునీటి నిల్వలను తొలగించే ఏర్పాటు చేయాలన్నారు. దోమలు పెరిగితే డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని.. ప్రతి గ్రామంలో క్రమం తప్పకుండా ఫాగింగ్ నిర్వహించాలని ఆదేశించారు. సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపులు, మైక్ అనౌన్స్ మెంట్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. తాగునీటి సరఫరా వ్యవస్థపై పర్యవేక్షణ ఉండాలని.. పైపు లైన్లలో లీకేజీలు లేకుండా చూడాలని ఆదేశించారు.

## కార్యకర్తే తెదేపాకు అధినేత

**గెలవకుండా వస్తే దగ్గరికి రానివ్వను**

‘త్వరలో స్థానికసంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. అందులో పోటీచేసిన ప్రతి ఒక్కరూ గెలిచితీరాలి. గెలవకుండా వస్తే దగ్గరకు రానివ్వను. ఓడిపోయినవారి స్థానంలో మరొకర్ని నియమిస్తా’ అని స్పష్టం చేశారు.

**సంబంధాలు మరింత బలోపేతం కావాలి**

‘కూటమి పార్టీల వారితో తెదేపాలోని ప్రతి నాయకుడు, కార్యకర్త మరింత మెరుగైన సంబంధాలను కొనసాగించాలి. 2024లో పార్టీ విజయానికి కూటమి పార్టీల్లోని నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ఎలా పనిచేశారో... అంతకుమించిన సమన్వయంతో రాబోయే రోజుల్లోనూ పనిచేయాలి. గ్రామస్థాయిలో ప్రజలకు చేరువయ్యేందుకు నాయకులు, కార్యకర్తలు మరింత కృషిచేయాలి’ అని సూచించారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాఘవేంద్రరెడ్డి, ఎంపీ బస్తిపాటి నాగరాజు, రాయలసీమ జోన్ సమన్వయకర్త శ్రీనివాసరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన రొట్టెల పండుగ..

అనంతరం నారాయణ మీడియాతో మాట్లాడుతూ... “412 సంవత్సరాల చారిత్రక నేపథ్యం ఉన్న ఈ దర్గాకు ప్రతి ఏటా భక్తుల సంఖ్య పెరుగుతోంది. 2014కి ముందు సుమారు 4 లక్షల మంది మాత్రమే వచ్చేవారు, వసతులు సరిగా లేవు. ఇప్పుడు వసతి సౌకర్యాలు, అభివృద్ధి పనులు భారీగా చేపట్టాం” అని తెలిపారు.గత ప్రభుత్వం దర్గా అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని విమర్శించిన మంత్రి, నెల్లూరు బారాషహీద్ దర్గాను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. దేశ–విదేశాల నుంచి భక్తులు నమ్మకంతో వస్తున్నారన్నారు. చెరువు నీటి శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టామని.. 6,315 మున్సిపల్ సిబ్బంది.. 1,870 పోలీసులు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

భద్రతకు గజ ఈతగాళ్లను సిద్ధం చేశామని, బోట్ షికారు కోసం 8 రకాల బోట్లు ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలని, అందరూ సుఖంగా ఉండాలని సంకల్పించి రొట్టె పట్టుకున్నట్లు మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు.

## రాజధాని ప్రాంతంలో డ్రోన్ డెలివరీ నెట్‌వర్క్

డెలివరీ విధానాన్ని ఆరంభించడమే కాకుండా, కొత్త లాజిస్టిక్స్‌కు పునాదులు వేస్తుందని తెలిపారు. ఎయిర్‌బౌండ్ వ్యవస్థాపకుడు, సీఈవో నమన్ పుష్ప్ మాట్లాడుతూ వస్తు రవాణా వ్యవస్థ స్వరూపాన్నే డ్రోన్ డెలివరీ మారుస్తుందన్నారు. 20 టన్నుల ట్రక్ సామర్థ్యంతో డ్రోన్లు ఒక్కో ప్యాకేజీని ఓ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరవేసే నెట్‌వర్క్‌ను నిర్మించడం తమ లక్ష్యమని తెలిపారు.

## ఆసుపత్రిలో ముద్రగడను పరామర్శించిన బొత్స, తోట త్రిమూర్తులు

ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఈరోజు ఆసుపత్రికి వెళ్లారు. ముద్రగడ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యుల నుంచి వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ముద్రగడ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండటం పట్ల వైసీపీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## పంచాయతీరాజ్ శాఖలో ప్రమోషన్ల పండగ..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో పదోన్నతుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతోంది. ఇప్పటికే సుమారు 10 వేల మందికి పైగా సిబ్బందికి ప్రమోషన్లు కల్పించారు. గత పదేళ్లలో ఇంత భారీ సంఖ్యలో ఈ శాఖలో పదోన్నతులు ఇవ్వడం ఇదే ప్రథమమని అధికారులు చెబుతున్నారు.

వర్షాకాలంపై కీలక సమీక్ష.. పవన్ కీలక ఆదేశాలు

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారులతో కీలక సమీక్ష నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి కాంతిలాల్ దండే, కమిషనర్ కృష్ణ తేజతో మాట్లాడి, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.

“వర్షాకాలంలో నిలిచి ఉన్న నీటితో దోమలు పెరిగి, పైపులైన్ల లీకేజీల వల్ల తాగునీరు కలుషితమై ప్రజలు అనారోగ్యం బారినపడే ప్రమాదం ఉంది. ప్రతి గ్రామ పంచాయతీ ప్రజారోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలి. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి. అన్ని గ్రామాల్లో బ్లీచింగ్ పౌడర్, క్లోరిన్ బిళ్లలు అందుబాటులో ఉంచి, అవసరమైన చోట తక్షణం వినియోగించాలి” అని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు.

## పర్యాటకరంగ అభివృద్ధికి ప్రణాళికలు

పెయ్యాల శశికుమార్ మంత్రి దుర్గేశ్‌ను సచివాలయంలో కలిశారు. రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ, ఫిల్మ్ మేకింగ్‌పై సదస్సు నిర్వహించాలనే వారి ప్రతిపాదనలపై మంత్రి సానుకూలంగా స్పందించారు.

## 2.0తో ఎరువుల బ్లాక్ మార్కెట్‌కు చెక్: అచ్చెన్నాయుడు

అవకాశం కల్పిస్తున్నామని, ఒకవేళ ఎరువుల సరఫరాలో ఏవైనా సమస్యలు ఉంటే తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్ 155251 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.

రాష్ట్రంలో టమాటా ధరలు పూర్తిగా పడిపోయాయంటూ విపక్షాలు చేస్తున్న ప్రచారం అవాస్తవమని మంత్రి కొట్టిపారేశారు. మార్కెట్ యార్డ్ గణాంకాల ప్రకారం టమాటా రేట్లు స్థిరంగానే ఉన్నాయన్నారు. అలాగే ‘జైన్ మ్యాంగో పల్ప్ యూనిట్’ మూతపడిందంటూ జరుగుతున్న ప్రచారం కూడా పచ్చి అబద్ధమని, రైతులెవ్వరూ ఇలాంటి దుష్ప్రచారాలను నమ్మి తప్పుదోవ పట్టవద్దని, కేవలం ప్రభుత్వ అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని విజ్ఞప్తి చేశారు.

## దళిత, క్రైస్తవ సమర సంఖారావం బహిరంగసభకు తరలిరావాలి

### పిలుపునిచ్చిన కెవి కృష్ణారావు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)**



చలో ఏలూరు ఈ నెల 28 తేదీ ఆదివారం ఏలూరు లో జరుగనున్న దళిత, క్రైస్తవ సమర సంఖారావం బహిరంగసభ మాజీ న్యాయమూర్తి, ప్రముఖ హైకోర్ట్, సుప్రీం కోర్ట్ న్యాయవాది, జడ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగనున్న బహిరంగ సభకు, ప్రకాశం జిల్లా నుంచి స్వచ్ఛందంగా వేలాదిగా, దళితులు, దళిత క్రైస్తవులు తరలి రావాలి అని జైభీమ్ రావ్ భారత్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కృష్ణారావు పిలుపునిచ్చారు. దళిత ప్రజలు వేల యేండ్ల నుంచి తిండికి, గుడ్డకు, విద్య, వైద్యం, అన్నింటికి మించి ఆత్మగౌరం కోసం ఎదురు చూసి బాబా సాహెబ్ అంబెడ్కర్ పుణ్యమా అని మనకు కొన్ని హక్కులు కల్పించంబడ్డాయి. అప్పటినుంచి మన దళిత ప్రజలు తిండి తింటూ, గుడ్డలు కట్టుకొని, చదువుకొని యేవో నాలుగు ఉద్యోగాలు చేసుకుంటుంటే ఓర్వలేని మనువాద జాతులు, మన మధ్యలో కూల్చలేని అడ్డుగోడలు కడుతూ, మతాల మధ్యలో చిచ్చుపెట్టి, ఆమంటల్లో చలికాచుకొంటూ దళిత రక్త సంబంధం ఉన్న, భరత మాత ముద్దు బిడ్డలను, అంబెడ్కర్ వారసులమైన మనల్ని. కులాలుగా, మతాలు గా చీల్చి వాళ్ళ అధికారం కోసం, వాళ్ళ ఆధిపత్యం కోసం, మనల్ని చీల్చి వాళ్ళు పబ్బం గడుపుకొంటూ ఉన్నారు. కాబట్టి మనము మన ఐక్యత చాటుకుందాం, అగ్రకుల భావజాలంతో, మనువాధాన్ని అమలు చేసుకోవాలి అని చూస్తూ ఉన్న పాలక వర్గాలు. నేడు దళిత వర్గాల ప్రజలు 20 నుంచి 25 శాతం వరకు ఉంటారు అని అంచనా ఉంది. ఒకవేళ కుల గణన, జనగణన జరిగితే మన రిజర్వేషన్స్ వాటా పెంచ్చాల్సి ఉంటుంది కాబట్టి మనల్ని మన ఐక్యతను దెబ్బ తీయడం కోసం మనల్ని కులాలుగా, మతాలుగా చీల్చి,మనకు ఉన్న రిజర్వేషన్స్ తీసివేసేటందుకు జరుగుతున్న పెద్ద కుట్ర, ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో యే కులాలకు వర్తించని విధంగా కేవలం దళితులు మాత్రమే మతం మారితే కులం మారుతుంది వేరే యే కులాల వారికీ వర్తించని దీజ కేవలం మన దళితులకే ఎందుకు. రండి “జడ శ్రవణ్” అన్న పిలుస్తున్నారు. రండి, తరలి రండి, వేలాదిగా, ఉప్పెనలా దూసుకు రండి,మనహక్కులు మనం సాధించుకుందాం, ఈ సభ మనది ప్రతీ దళిత బిడ్డ, ప్రతీ దళిత ఉద్యోగి, ప్రతీ దళిత విద్యార్ధి, ప్రతీ దళిత ఉద్యమ కారులు, తరలి రండి, ప్రతి క్రైస్తవ సహోదరుడు, ప్రతీ సహోదరి, దేవుని సేవకుడు, ప్రతీ పాస్టరు, ప్రతీ సువార్తికుడు, మన ఐక్యత చాటుకుందాం, ఇది మన సభ, లేకుంటే మన మనుగడకే ముప్పు, ఈ మనువాద పాలకులకు బుద్ధి చెబుదాం. దళితుల, దళిత క్రైస్తవుల ఐక్యత చూపిద్దాం.

## ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ మళ్లింపు మార్గాలను అనుసరించి పోలీసులకు సహకరించాలి

### మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జూన్ 26)** ఈ నెల 27న శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం జిల్లాలోని గిద్దలూరు మండలం క్రిష్ణంశెట్టిపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో “సంజీవిని డిజిటల్ నర్వ్ సెంటర్”ను ప్రారంభించనున్న నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు, ప్రజా రవాణాకు అంతరాయం కలగకుండా లారీలు, బస్సులు, ఇతర భారీ గూడ్స్ వాహనాలకు ట్రాఫిక్ మళ్లింపు అమలు చేస్తున్నట్లు మార్కాపురం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు, వాహనదారులు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు భారీ వాహనాలు, గూడ్స్ వాహనాలకు ఈ ట్రాఫిక్ మళ్లింపు నిబంధనలు అమలులో ఉంటాయన్నారు. అదే విధంగా కార్లు, బస్సులు, ఇతర చిన్న వాహనాలకు ఉదయం 11 నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ నిబంధనలు అమలులో ఉంటాయని తెలిపారు.

**ట్రాఫిక్ మళ్లింపు మార్గాలు**

నంద్యాల నుంచి గిద్దలూరు వైపు వచ్చే భారీ వాహనాలు (లారీలు, బస్సులు), మార్కాపురం నుంచి గిద్దలూరు వైపు వచ్చే భారీ వాహనాలు (లారీలు, బస్సులు) మళ్లింపు మార్గంలో ప్రయాణించాల్సి ఉంటుంది. మార్కాపురం నుంచి గిద్దలూరు వైపు వెళ్లే భారీ వాహనాలు మోటు, పోరుమామిళ్ల, మైదుకూరు మార్గం మీదుగా తమ గమ్యస్థానాలకు వెళ్లాల్సిందిగా సూచించారు. నంద్యాల నుంచి మార్కాపురం వైపు వెళ్లే భారీ వాహనాలు నంద్యాల, ఆళ్లగడ్డ, మైదుకూరు, పోరుమామిళ్ల, తాటిచెర్ల మోటు మార్గం మీదుగా ప్రయాణించాల్సిందిగా కోరారు.

**వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు**

మార్కాపురం నుంచి గిద్దలూరు వైపు వచ్చే వాహనాలు అవసరమైతే పందిళ్లపల్లి టోల్ గేట్ వద్ద నిలుపుదల చేసుకోవాలి. నంద్యాల నుంచి మార్కాపురం వైపు వచ్చే వాహనాలు భీమేశ్వరం ఆలయం సమీపంలోని ఖాళీ ప్రదేశంలో తమ వాహనాలను నిలిపి ఉంచుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ఆదెమ్మకు నివాళులర్పించిన జాతీయ ఎస్సీ కమిషన్ సెక్రటరీ గుడేయ్ శ్రీనివాసరావు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)**



నగరంలో సుజాత నగర్ 5వ లైన్‌లో ఇంటివలే అనారోగ్యంతో మరణించిన పెద కొత్తపల్లి గ్రామం నరసాయపాలెంకు చెందిన మేరంపూడి ఆదెమ్మ చిత్రపటానికి శుక్రవారం జాతీయ ఎస్సీ కమిషన్ సెక్రటరీ గుడేయ్ శ్రీనివాసరావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్ లు పూలమాల వేసి నివాళు ర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మద్దిపాడు మండల సీనియర్ టిడిపి యువ నాయకులు పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్), మేడికొండ మోహన్, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో 90% ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ

### క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్ రాజాబాబు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)**

జిల్లాలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ పి రాజాబాబు ఆదేశించారు. శుక్రవారం ఆయన ఒంగోలు నగరంలోని ఎన్జీవో కాలనీలో పర్యటించి క్షేత్రస్థాయిలో ఇంటింటికీ ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ, స్వీకరించిన వివరాల డిజిటైజేషన్ చేస్తున్న తీరును పరిశీలించారు. కాగా, జిల్లాలో శుక్రవారం నాటికి ఎన్యుమరేషన్ పత్రాల పంపిణీ 90 శాతం జరిగిందని, డిజిటైజేషన్ కూడా 10 శాతానికి పెరిగిందని అధికారులు ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. ఆచూకీ లభించని ఓటర్ల గురించి తెలుసుకునేందుకు స్థానిక బిఎల్ఏల సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ వచ్చేనెల 10వ తేదీ నాటికే ఈ మొత్తం ప్రక్రియను పూర్తిచేసేలా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న పరిణామాలపై కలెక్టర్ ఆరా తీశారు. అదనపు బిఎల్వోలు, ఏఈఆర్వోల అవసరముంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్డిఓ చంద్రశేఖర్ నాయుడు, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణయ్య, అసిస్టెంట్ కమిషనర్ రాంభూపాల్‌రెడ్డి, ఇతర అధికారులు ఉన్నారు.

# కేంద్ర విద్యా శాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

### ప్రశ్నాపత్రాల లీకేజీని అరికట్టలేని అసమర్ధ మోడీ ప్రభుత్వం గద్దె దిగాలి

### ఏపీసీసీ అధికార ప్రతినిధి, ఉమ్మడి ప్రకాశం జిల్లా డీసీసీ అధ్యక్షులు షేక్ సైదా






**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)**

మోడీ పుష్కర కాల పాలనలో 98 సార్లు వివిధ పరీక్షా పత్రాలు లీకేజీకి గురి అయ్యాయని దాదాపు నాలుగు కోట్ల మంది వివిధ ఉద్యోగాలకు, నీట్, సీబీఎస్ఈ, యూపీఎస్సీ, గ్రూప్ పరీక్షలు, ఐఏఎస్ లాంటి సివిల్ సర్వీస్ ఉద్యోగాలకు, వివిధ కాంపి టేటివ్ పరీక్షలకు దేశంలోని కోట్లాదిమంది యువకులు, విద్యార్థులు రేయిం బవుళ్లు శ్రమించి, ఏళ్ల తరబడి సమయాన్ని డబ్బును ఎక్కించి కష్టపడి చదివి పరీక్షలకు ప్రిపేర్ అయి పరీక్షలు రాస్తే! మోడీ అసమర్ధ పాలన మూలంగా, కేంద్ర విద్యా శాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్ అసమర్ధత, అవినీతి, బంధు ప్రీతి మూలంగా దేశంలోని కోట్లాదిమంది నిరుద్యోగ యువతీ యువకుల, విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా తయారైందని ఇప్పటికే అనేకమంది యువతీ యువకులు, విద్యార్థినిలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు ఒంగోలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మోడీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. దేశంలో నీట్ పరీక్షలు రాసిన దాదాపు 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైందని ఇప్పటివరకు దాదాపు 9 మంది విద్యార్థులు నిస్సహాయ స్థితిలో ఆత్మహత్యకు పాల్పడ్డారన్నారు. దాదాపు 17 లక్షల మంది సీబీఎస్ఈ పరీక్షలు రాసిన విద్యార్థుల జవాబు పత్రాలు తారుమారు కావడంతో విద్యార్థులు నైరాస్యంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, మోడీ పుష్కర కాలంలో ఓట్ చోరీ, సీట్ చోరీ, నోట్ చోరీ, ప్రభుత్వ చోరీ, ఇప్పుడు విద్యార్థుల పరీక్ష పేపర్ల చోరీ కూడా పాల్పడుతుందని సైదా తీవ్రంగా విమర్శించారు. రాహుల్ గాంధీ సారధ్యంలో గుజరాత్ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన కోట కళాశాల ప్రాంగణం నుంచి ప్రారంభించిన విద్యార్థుల గర్జన దేశవ్యాప్తంగా ప్రారంభమైందని సైదా అన్నారు. రాష్ట్రంలోని డబల్ ఇంజన్ సర్కారు ప్రభుత్వంలో కూడా డీఎస్సీ ఉద్యోగాల నియామకంలో అవకతవకలు జరిగాయని సైదా అన్నారు. ఒంగోలు నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవిరెడ్డి ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతి, యువకుల విద్యార్థుల భవిష్యత్తుతో మోడీ ప్రభుత్వం చలగాట ఆడటం సమంజసం కాదని ఆయన అన్నారు. రాష్ట్ర కేకేసి చైర్మన్ పైపు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ మోడీ, అవినీతి అక్రమాలు, అసమర్ధత పాలన మూలంగా దేశం అధోగతి పాలు అయిందని రైతులు కార్మికులు కర్షకులు చివరికి విద్యార్థులు యువకులు కూడా రోడ్లెక్కి ఆందోళన చేస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మనం ప్రసన్నరాజు మాట్లాడుతూ దేశంలోని 150 కోట్ల మంది ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న మోడీ ప్రభుత్వానికి ఒక క్షణం కూడా అధికారంలో కొనసాగే అర్హత లేదని ఆయన ధ్వజమెత్తారు. ఈ మీడియా సమావేసంలో రాష్ట్ర మైనార్టీ డిపార్ట్మెంట్ ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ, రాష్ట్ర కేకేసి ప్రధాన కార్యదర్శి సుధీర్ వర్మ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గోరంట్ల కోటేశ్వరరావు, షేక్ రసూల్, కాకర్లపూడి వేణు రాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు ఇరిగినేని వెంకట నరసయ్య, పైకం మధు, జాకబ్, తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమన్ని సద్వినియోగం చేసుకోండి

**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జూన్ 26)**

ఈ నెల 28న జరిగే పల్స్ పోలియో కార్యక్రమం నందు మండలంలోని 0–5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు అందేలా, ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు వైద్యాధికారి డాక్టర్ పి సాయి శ్రీ చరణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పి సాయి శ్రీ చరణ్ మాట్లాడుతూ చిన్నగంజాం ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది అధ్వర్యంలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ప్రభుత్వ కార్యాలయాలు, కూడలి నందు పోలియో కేంద్రలను నిర్వహిస్తారని తెలిపారు. వాటి నందు తమ పిల్లలకు పోలియో చుక్కలను అందించాలని కోరారు. పోలియో కేంద్రలకు తమ పిల్లలను తీసుకు వచ్చే సమయంలో చిన్నరుల ఆధార్ కార్డు, చిన్నరులకు ఆధార్ లేనిపక్షంలో తల్లి ఆధార్ కార్డు, ఆధార్ కి కేవైసి అయిన ఫోన్ నెంబర్ తో రావాలని విజ్ఞప్తి చేసారు. అరోగ్య కేంద్రం పరిధిలోని తల్లిదండ్రులు తమ పిల్లలను పోలియో కేంద్రనికి తీసుకువచ్చి ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు.

# 28న కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫీజుల చెల్లింపు

### జిల్లా అధ్యక్షులు మండల మురళీకృష్ణ




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)**

ఒంగోలు నగరంలోని నిర్మల్ నగర్‌లో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం మీడియా సమావేశం నిర్వహించారు. జూన్ 28వ తేదీ ఆదివారం ఉదయం ఒంగోలు నగరంలోని ఎస్ జి వి ఎస్ కన్వెన్షన్ లో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫీజుల చెల్లింపు కార్యక్రమము మరియు కమ్మ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం జరుగుతుందని సంఘం అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ తెలిపారు. ఈ సమావేశంలో మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ 250 మంది విద్యార్థులకు రూ.65 లక్షల రూపాయలు ఫీజులు చెల్లిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమానికి ఒంగోలు సంతనూతలపాడు కందుకూరు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, శాసనమండలి సభ్యులు కంచర్ల శ్రీకాంత్, రాష్ట్రంలోని కమ్మ సంఘం పెద్దలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు పాల్గొన్నారు . ప్రకాశం జిల్లాలోని కమ్మ కుటుంబ సభ్యులు విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఆలా హనుమంతరావు, వన్ కే డోనర్స్ క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర్లు , కోశాధికారి మందాడి రాఘవరావు, రావుల పద్మజ, మోటుపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్ మండల పర్యటన

**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జూన్ 26)**

బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ నేడు శనివారం బాపట్ల జిల్లాలోని చినగాంజం మండలంలో పలు ముఖ్య కార్యక్రమాల్లో పాల్గొనున్నట్లు బీసీవై పార్టీ కేంద్ర కార్యాలయం ప్రతినిధులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సదరు పర్యటనలో బాగంగా శనివారం సాయంత్రం 04:00 గంటలకు, ఇటీవల ఈదుముడి ఘటనలో దాడికి గురైన ఆవులదొడ్డి గొల్లపాలెం గ్రామానికి చెందిన గొర్రెల కాపరులను బోడే రామచంద్ర యాదవ్ ప్రత్యక్షంగా కలిసి పరామర్శించనున్నారని తెలిపారు. బాధిత కుటుంబాల యోగక్షేమాలను తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పడంతో పాటు, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలపై హామీ మరియు బాధితులకు బీసీవై పార్టీ తరపున పూర్తి సంఘీభావాన్ని ప్రకటించనున్నాట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బీసీవై పార్టీ నాయకులు, మండల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పార్టీ కేంద్ర కార్యాలయం విజ్ఞప్తి చేస్తోందని అన్నారు.

# ఈదుమూడి యాదవ గొర్రెలు కాపరుల పై జరిగిన అమానుష దాడి ఘటనను ముక్త కంఠంతో ఖండించిన ప్రజా సంఘాలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)**

ఈదుమూడి గ్రామంలో జులై 7న 2026వ తేదీన యాదవ కులానికి చెందినటు వంటి గొర్రెల కాపరులైన వడ్లమూడి మధు యల్లావుల అనిల్ పై జరిగిన భౌతిక దాడి మరియు కులం పేరు తో బూతులు తిట్టి కించపరుస్తూ అవహేళనగా మాట్లాడటం మహిళలను ఉద్దేశించి అసభ్యకరంగా పచ్చి బూతులు తిట్టిన ఉప్పల సుబ్బారావు మరియు ఉప్పల వెంకటేశ్వర్లు తదితరులపై నాగులుప్పలపాడు పోలీస్ స్టేషన్‌లో నమోదైన 57/2026 కేసులో వెంటనే ముద్దాయిలను అరెస్టు చేయాలని, ముద్దాయిలు పెట్టిన కౌంటర్ కేసు 58/2026 ను రద్దు చేయాలని హైదరి క్లబ్ మీటింగ్ హాల్లో శుక్రవారం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజాసంఘాలు ముక్తకంఠం తో డిమాండ్ చేశాయి. పలువురు మాట్లాడుతూ సంఘటన జరిగి మూడు వారాలు గడుస్తున్నప్పటికి ప్రభుత్వం పట్టించుకోక పోవడం శోచనీయం అని, బాధితుల గ్రామం ఆవుల దొడ్డి గొల్లపాలెం పి4 కింద ముఖ్యమంత్రి చంద్రబాబు దత్తత తీసుకున్న గ్రామంలోనే ఈ పరిస్థితులు ఉంటే మిగతా చోట్ల పరిస్థితులు ఎలా ఉంటున్నాయోనని ఆందోళన వ్యక్తం చేశారు.

**ఈదుమూడిలో గొర్రెలు కాపరుల పై జరిగిన అమానుష ఘటనలో...**

నిందితులకి కొమ్ము కాస్తున్నది ఎవరని, నిందితులను కాపాడుచున్న సూత్రదారులు ఎవరు అని, అధికారుల కాలయాపనలో మతలబు ఏమిటి అని వక్తలు ప్రశ్నించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సమస్య పరిష్కార సాధన కు నిర్ణయాలు, భవిష్యత్ ప్రణాళిక రూపకల్పన గురించి చర్చించారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర శతాబ్ది ఉత్సవ అధ్యక్షుడు బొట్లా రామారావు అధ్యక్షతన జరిగిన జరిగిన ఈ సమావేశంలో జాతీయ ఎరుకుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ధర్మా, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు దాసరి చెన్నకేశవులు, బీఎస్పీ రాష్ట్ర నాయకులు తాటిపర్తి వెంకటస్వామి, సమాజ్ వాది పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాశం వెంకటేశ్వర్లు, ద్రవిడ దేశం పార్టీ అధ్యక్షులు కృష్ణారావు, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్డక ఆంజనేయమూర్తి, జిల్లా అధ్యక్షులు బొట్ల సుబ్బారావు, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు నాగమల్లేశ్వరి, బాపట్ల జిల్లా అధ్యక్షులు తాడిబోయిన లక్ష్మీప్రసాద్, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు షేక్ అజీజ్, బీసీ నాయకులు గవిని శ్రీను, గుళ్లాపల్లి వీరభద్రాచారి, పులి హరి కృష్ణ, ఆతిన వెంకటరావు, వడ్లమూడి భాస్కరరావు, జడ బాల నాగేంద్ర, బంకా చిరంజీవి, మసిముక్కు భాస్కర్, బాధితులు వడ్లమూడి మధు, ఎల్లావుల అనిల్, గొర్ల పెంపకం దారుల సంఘం నాయకులు కిలారు పెద్దబ్బాయి, తిరుపతిరావు, బుర్రి ఆంజనేయులు, ఫణిదపు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# కాపు ఐఏఎస్ శ్రీలక్ష్మికి పోస్టింగ్ ఇచ్చి సునీల్‌కు డీజీపీ పోస్ట్ ఇవ్వకుండా దళితులను అవమానించిన ముఖ్యమంత్రి

### విజయవాడ సాయికృష్ణ పోలీస్ హత్యలో కాపు సామాజిక వర్గాన్ని ఓదార్చటానికే

### దళిత నేత నీలం నాగేంద్రరావు ఆరోపణ




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్ల నుండి పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న సీనియర్ ఐఏఎస్ శ్రీలక్ష్మికి నాలుగు రోజుల్లో రిటైర్ అవబోతుండగా సాధారణ పరిపాలన శాఖ ప్రత్యేక కార్యదర్శిగా కూటమి ప్రభుత్వం నియమించటం కాపు సామాజిక వర్గాన్ని సముదాయించడానికేనని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆరోపించారు. శుక్రవారం సమితి కార్యాలయంలో నీలం నాగేంద్రరావు మాట్లాడుతూ రఘురామ కృష్ణంరాజును కస్టడీలో థర్డ్ డిగ్రీ ఉపయోగించి కొట్టారనే అభియోగంతో సిబిసిఐడి చీఫ్ గా ఉన్న దళితుడైన పివి సునీల్ కుమార్ కు పోస్టింగు ఇవ్వకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు దళిత జాతిపై ఉన్న కక్షను తెలియజేశాడన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి జగన్ ను హేళన చేశాడనే సాకుతో అప్పటి వీూ రఘురామ కృష్ణంరాజును సి బి సిఐడి అదనపు డీజీగా ఉన్న పీవీ సునీల్ కుమార్, ఓఎస్డీగా ఉన్న విజయ్ పాల్‌లు పోలీస్ కోటింగ్ ఇచ్చారని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేసు కట్టించారన్నారు. సీబీసీఐడీ ఓఎస్డీగా ఉన్న మాదిగ కులస్తుడైన విజయ్ పాల్ ను విచారణ పేరిట ఒంగోలుకు పిలిపించి అప్పటి ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ చేత అరెస్టు చేయించారు అన్నారు. అలాగే గుంటూరు ప్రభుత్వ వైద్యురాలు కాపు కులానికి చెందిన నీలం ప్రభావతిని విచారణ పేరిట వేధించి కాపు కోటరీ సనాతన పవన్ స్టార్ ఆదేశాలతో అరెస్టు చేయకుండా కోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకునేలా కూటమి ప్రభుత్వ పెద్దలు సహకరించారన్నారు. తెలంగాణ నుండి విడిపోయిన నవ్యాంధ్ర ప్రదేశ్ కు తొలి డీజీపీగా పదవి స్వీకరించబోతున్న మాల కులానికి చెందిన పివి సునీల్ కుమార్ ను అనుమతి లేకుండా విదేశాలకు వెళ్ళాడు అనే కుంటి సాకుతో కూటమి ప్రభుత్వం సస్పెండ్ చేసిందన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ సర్వీసుల్లో అనేక భారీ కుంభకోణాలు అక్రమాలు చేసిన వారికి కూడా రిటైర్ సమయంలో పోస్టింగులు ఇచ్చి వారి గౌరవాన్ని ఆయా ప్రభుత్వాలు కాపాడుతాయి కానీ చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, బిజెపి దళిత వ్యతిరేక మనువాద సనాతన ప్రభుత్వం మాల, మాదిగ ఐపీఎస్ ఆఫీసర్లపై కక్ష కట్టి ఓఎస్డి మాదిగ కులానికి చెందిన విజయ్ పాల్ ను ఒంగోలులోనే అరెస్టు చేసి జైలుకు పంపించిందన్నారు. డీజీపీ కావాల్సిన పీవీ సునీల్ కుమార్‌కు పోస్టింగు ఇవ్వకుండానే లూప్ లైన్లో పెట్టి రిటైర్ అయ్యేదాకా కక్ష తీర్చుకొని దళితజాతిని అవమానించింది అన్నారు. ఓబులాపురం గనుల అక్రమాల కేసులో జైలుకు వెళ్లి వచ్చిన ఐఏఎస్ కాపు శ్రీలక్ష్మి మరో నాలుగు రోజుల్ల రిటైర్ అవ్వనుండగా విజయవాడ సాయికృష్ణ పోలీస్ లాకప్ డెత్ కేసులో సీఐ నాగరాజు ను జైలుకు పంపించిన పరిస్థితుల్లో కాపు సామాజిక వర్గాన్ని సంతృప్తి పరచటానికె కాపు కులానికి చెందిన శ్రీలక్ష్మికి సాధారణ పరిపాలన శాఖ ప్రత్యేక కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చి కాపులు కన్నీళ్లు ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తుడిచారని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర ఆరోపించారు.



# నేత్రపర్వంగా శ్రీ వారి కళ్యాణం

### –పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు – వేడుకగా తిరు వీధి ఉత్సవం – ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం దేవస్థానం కళ్యాణ మండపంలో శ్రీవారి కల్యాణోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. ప్రముఖ వైఖానస ఆగమ వేద పండితులు పరాంకుశం సీతారామాచార్యులు ఆధ్వర్యం వహించారు. సాయంత్రం శ్రీవారి తిరు వీధి ఉత్సవం కనుల పండుగగా నిర్వహించారు. శ్రీగిరి వీధుల్లో శ్రీవారు ఉభయ దేవరులతో కలిసి విహరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారికి స్వాగతం పలికి హారతులు ఇచ్చారు. భక్తులు ఆనంద తాండవం చేశారు. అనంతరం స్వర్ణ సుబ్బారావు బృందం కోలాట ప్రదర్శనతో ఆకట్టు కుంది. ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ రాజేష్, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు జై శంకర్ ఆలూరు కుమార్ ఆత్రేయ, తదితరులు పర్యవేక్షించారు. భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.









## భూ ఆక్రమణకు పాల్పడుతున్న మాఫియా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, చీరాల, జూన్ 26)

చీరాల సిదూర్ కాలనీ చేనేత కార్మికుల పై గత మూడు నెలలుగా జరుగుతున్న బెదిరింపులు, చేనేత కార్మిక సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు డా. మాచెర్ల మోహనరావు సహచరులపై హత్యా ప్రయత్నం చేసిన గూండాలపై హత్యాయత్నం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, కోర్టు ఉత్తర్వులను ధిక్కరిస్తూ భూ ఆక్రమణ కి పాల్పడుతున్న మాఫియా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం ఎంసీఏ భవనంలో అన్ని ప్రజా సంఘాల, రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డా. మాచెర్ల మోహనరావు వరుసగా జరిగిన సంఘటనలనూ, కేసు పూర్వాపరాలను వివరించారు. అనంతరం వివిధ ప్రజా, దళిత సంఘాల రాష్ట్ర జిల్లా నాయకులు, కాంగ్రెస్ ఇతర పార్టీల నాయకులు మోహనరావుకు మద్దతు తెలుపుతూ చేనేతల భూమి కబ్జా నిరోధించే చర్యలకు పూర్తి స్థాయిలో సహకరిస్తామని, ఉద్యమంలో పాల్గొంటామని తెలియజేశారు. సమావేశం లో మోహనరావు తో పాటు ఓపీడీఆర్ రాష్ట్ర నాయకులు సుధాకరరావు, ఎరుకల హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు ధర్మా, కుల నిర్మూలన సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటరావు, ప్రజా కళామండలి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ బృందం, యం ఆర్ పి ఎస్ నాయకులు ఆనంద్, బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరు వెంకటేశ్వర్లు, అమరుల బంధు, మిత్రుల కమిటీ రాష్ట్ర నాయకులు అంజమ్మ, పిడియం రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు, వెంకటేష్ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫోరం నాయకులు నూకతోటి రవికుమార్, రచయిత కత్తి కళ్యాణ్, ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సైదా మరియు జిల్లా నాయకులు పాల్గొని ప్రసంగించారు. పౌర హక్కుల సంఘం అధ్యక్షురాలు నల్లూరి కాంతి, నరసింహారావు వందన సమర్పణ చేశారు.

## వేమూరు తాలుకా ఏపీజిఇఏ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



(షణ్ముఖ వెలుగు, వేమూరు, జూన్ 26)

బాపట్ల జిల్లా వేమూరు తాలుకా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. శుక్రవారం వేమూరు మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా హడాక్ కమిటీ చైర్మన్ జివివి రాఘవరెడ్డి కన్వీనర్ పి శ్రీనివాసరావు అధ్వర్యంలో ఎలక్షన్ ఆఫీసర్ కె రోశయ్య, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ వై రాజేష్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో నూతన కమిటీ ఎన్నకైంది. సంఘం ప్రెసిడెంట్ గా టి అమర్నధ్, జెనరల్ సెక్రెటరీ వి శ్రీకాంత్, ట్రెజర్ పివి రోషయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎమ్ అనురాధ, వైస్ ప్రెసిడెంట్లుగా ఎమ్ ప్రసాద్‌రావు, బి గోపికృష్ణ, జి సత్తవతి, ఐ శ్రీజ, కె విజయ భాస్కర్, జాయింట్ సెక్రెటగా కె ఇందిర ప్రియదర్శిని, కె పున్నరావ్, సిహెచ్ వివేక్ బాబు, బి గౌతమ్, ఎమ్ శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వి భార్గవిలు ఎన్నికైయ్యారు. ఎన్నిక కాబడిన కార్యవర్గం ముడు సంవత్సరాలు సేవలు అందించనుంది.

## ప్రకాశం జిల్లాలో బోడె రామచంద్ర యాదవ్ పర్యటను విజయవంతం చేయండి

### బీసీవై పార్టీ జిల్లా కన్వీనర్ చల్లా హరి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)

ఈ నెల 27వ తేదీ శనివారం భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పర్యటిస్తున్నారని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు, ప్రకాశం జిల్లా భారత చైతన్య యువజన పార్టీ జిల్లా కన్వీనర్ చల్ల హరి ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో ఈదుముడి గ్రామంలో గొర్రెల కాపరులపై దాడి చేయటం బాధితుల పైనే అక్రమ కేసు పెట్టడాన్ని అన్యాయముని అలాంటి బాధితులకు బాసటగా నిలవడానికి రామచంద్ర యాదవ్ 27వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు ఆవుల మంద గొల్లపాలెంలోని బాధితులను పరామర్శిస్తున్నారని వారు తెలిపారు. గొర్రెల కాపరుల పై జరిగిన దాడికి సంబంధించి నేటికీ అధికారులు బాధితుల పై పెట్టిన అక్రమ కేసులు రద్దు చేయలేదని దాడి చేసిన ముద్దాయిలను అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తున్నారని గ్రహించిన రామచంద్ర యాదవ్ బాధితులను పరామర్శించడానికి రావడం సంతోషకరమని తెలిపారు. గతంలో ఒంగోలు కలెక్టర్ కార్యాలయం నందు భారీ ఎత్తున ధర్నా చేసిన ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. శనివారం ఉదయం 8.30 గంటలకు కందుకూరు నియోజకవర్గం లింగసముద్రం మండలం జంపాలవారిపాలెం నందు బోడి పోలురాజు గృహప్రవేశ కార్యక్రమంలో రామచంద్ర యాదవ్ పాల్గొంటున్నారని తెలిపారు.

# రైతును ముంచి... కార్పొరేట్లను మోస్తున్న ప్రభుత్వం..!

**పొగాకు బోర్డు రైతులదా ? కార్పొరేట్లదా ?**
**పొగాకు బోర్డు తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ వక్తలు**
**రూ.1000 కోట్లు కేటాయించి ఎస్టిసి, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేపట్టాలి**
**27న ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)

పొగాకు రైతుల సంక్షేమం కోసం ఏర్పాటైన పొగాకు బోర్డు రైతుల ప్రయోజనాలను పూర్తిగా విస్మరించి కార్పొరేట్ కంపెనీలకు తొత్తుగా మారిందని, రైతులు లేకుంటే పొగాకు బోర్డు ఉనికే ఉండదని పలువురు వక్తలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం, పొగాకు బోర్డు పూర్తిగా విఫలమయ్యాయని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రూ.1000 కోట్లు కేటాయించి ఎస్‌టిసి, మార్క్‌ఫెడ్, పొగాకు సహకార సమాఖ్యల ద్వారా కొనుగోళ్లు చేపట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఢిల్లీ రైతాంగ ఉద్యమాన్ని తలపించే స్థాయిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఒంగోలులోని ప్రకాశం భవన్ వద్ద చేపట్టిన పొగాకు రైతుల నిరవధిక నిరాహార దీక్ష శుక్రవారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. సంయుక్త కిసాన్ మోర్చాజిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు సారధ్యంలో రైతు-కూలీ సంఘం జిల్లా నాయకురాలు ఎస్ లలితకుమారి, ఎఐకెఎస్ నాయకురాలు బి పద్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి రమాదేవి, ముఖ్య అతిథిగా పాల్గొని ప్రభుత్వ విధానాల పై తీవ్ర విమర్శలు చేశారు .







**పొగాకు బోర్డు రైతులదా ? కార్పొరేట్లదా ? రైతు లేకుంటే బోర్డు ఎందుకు ?**

పొగాకు రైతుల కోసం ఏర్పడిన టుబాకో బోర్డులో రైతులకే ప్రాతినిధ్యం లేకుండా ఎవరో పెత్తనం చేయడం దారుణమని డి.రమాదేవి తీవ్రంగా విమర్శించారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలి, కౌలు, బేరన్ ఖర్చులు ఎంత పెరిగాయో ప్రభుత్వం, బోర్డు వద్ద లెక్కలే లేవా అని నిలదీశారు. గిట్టుబాటు ధర కల్పించడం ప్రభుత్వానిది, బోర్డుది బాధ్యత కాదా అని ప్రశ్నించారు. స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించిన ధరే అమలు కాకపోతే ప్రభుత్వ మాటకు విలువ ఏమిటని విమర్శించారు. పొగాకు కొనుగోళ్లలో ఐటీసీ, జిపిఎ వంటి కార్పొరేట్ కంపెనీలే ఆధిపత్యం చెలాయిస్తున్నాయని, రైతు శ్రమతో వేల కోట్ల పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వాలు రైతుల సంక్షేమానికి మాత్రం నిధులు కేటాయించకపోవడం అన్యాయమన్నారు. ప్రజల కోసం పనిచేయాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్నాయని ఆరోపించారు. పొగాకు సాగు ప్రాంతాల ఎమ్మెల్యేలు రైతుల సమస్యలపై నోరువిప్పకపోవడం విచారకరమన్నారు. 2025లో ప్రభుత్వం రూ.75 వేల కోట్లకు పైగా ఆదాయం పొందినప్పటికీ విపత్కర పరిస్థితుల్లో ఉన్న రైతులను ఆదుకునేందుకు రూ.1000 కోట్లు కేటాయించలేదా అని ప్రశ్నించారు. కంపెనీలకు లాభాలు, బీమా ఉంటే రైతులకు ఎందుకు ఉండకూడదని నిలదీశారు. ఉద్యోగుల మాదిరిగానే రైతులకు కూడా గౌరవప్రదమైన జీవన హక్కు కల్పించాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి కొనుగోళ్లు చేపట్టాలని, లేనిపక్షంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

**పొగాకు బోర్డు గులాంగిరి చేస్తోంది...**

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ పొగాకు రైతులను మోసగించడం ప్రభుత్వాలకు అలవాటైందన్నారు. ఐటీసీ వంటి కంపెనీలను నియంత్రించాల్సిన పొగాకు బోర్డు పాలకవర్గం వాటికే గులాంగిరి చేయడం సిగ్గుచేటన్నారు. రైతు సంక్షేమాన్ని విస్మరించిన పాలకవర్గం ఉన్నా ఒకటే, లేకున్నా ఒకటేనని విమర్శించారు. ప్రభుత్వం ఇకనైనా దిగిరాకుంటే తీవ్ర స్థాయిలో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

**రాజును యాచకుడిగా మార్చారు...**

మాజీ ఎమ్మెల్యే, ఎన్టీఆర్ కళాపరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతును యాచకుడిగా మార్చిన పాలన ఇది అని మండిపడ్డారు. వ్యవస్థలో జవాబుదారీతనం పూర్తిగా కనుమరుగై కార్పొరేట్ వ్యవస్థే పాలనను నడిపిస్తోందన్నారు. అవినీతిమయమైన పాలన కారణంగా రైతు నష్టపోతున్నాడని విమర్శించారు. పొగాకు సాగు ప్రారంభానికి ముందే బోర్డు స్పష్టమైన విధివిధానాలు ప్రకటించాలని, రైతులు శాశ్వత పరిష్కారం కోసం ఐక్య ఉద్యమం చేపట్టాలని పిలుపునిచ్చారు.

**27న రైతుల సత్తా చూపాలి...**

సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు మాట్లాడుతూ నెల రోజులుగా రైతులు ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. రైతుల ప్రయోజనాలను విస్మరించి పొగాకు బోర్డు దోబూచులాడుతోందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే శనివారం చేపట్టనున్న ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది రైతులు తరలివచ్చి పొగాకు రైతుల శక్తి ఏమిటో ప్రభుత్వానికి చూపించాలని పిలుపునిచ్చారు.

**రైతు బతికితేనే దేశం బతుకుతుంది....**

రాష్ట్ర సేవా సమాఖ్య అధ్యక్షులు బెజవాడ వెంకట్రావు మాట్లాడుతూ పొగాకు రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. డీలర్లు సిండికేట్‌గా మారి రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. పెన్షన్లు, జీతాల కోసం వేల కోట్లు వెచ్చించే ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు రూ.1000 కోట్లు కేటాయించలేదా అని ప్రశ్నించారు. రైతు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రభుత్వం గుర్తించాలని కోరారు.

**పోరాటానికి సంఘీభావం...**

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె సైదా మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలను డబుల్ ఇంజన్ ప్రభుత్వం అణచివేస్తోందని విమర్శించారు. పొగాకు రైతుల న్యాయమైన పోరాటానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని ప్రకటించారు. సిపిఐ (ఎంఎల్ జిల్లా కార్యదర్శి ) డివిఎన్ స్వామి, అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ మాలంపాటి కృష్ణారావు, ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పరిటాల సుబ్బారావు, రైతు సంఘం జిల్లా నాయకులు పెంట్యాల హనుమంతరావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇరిగినేని వెంకటనరసయ్య, కేటరర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు కామేపల్లి శ్రీనివాసరావు (జెమిని), కాంగ్రెస్ నాయకులు మన్నం ప్రసన్నరాజు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుల తదితరులు మాట్లాడుతూ పొగాకు రైతుల న్యాయమైన పోరాటానికి అన్ని వర్గాలు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే రూ.1000 కోట్లు కేటాయించి రైతులను ఆదుకోవాలి. లేకుంటే 27న ఢిల్లీ రైతాంగ ఉద్యమాన్ని మరిపించే స్థాయిలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు కూలి సంఘ రాష్ట్ర అధ్యక్షులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు,రైతు సంఘ జిల్లా అధ్యక్షులు పమిడి వెంకటరావు, ఉపాధ్యక్షులు ఎస్ కె మాబు, రైతు సంఘ జిల్లా అధ్యక్షులు (మల్లయ్య లింగం భవన్ ) కె వీరారెడ్డి, కార్యదర్శి వడ్డె హనుమారెడ్డి, నాయకులు, టి శ్రీకాంత్, వివిధ సంఘాల నాయకులు సిఎస్ సాగర్, కంకణాల ఆంజనేయులు, నెరుసుల వెంకటేశ్వర్లు, అబ్బూరి వెంకటేశ్వర్లు, కనపర్తి సుబ్బారావు, బెజవాడ శ్రీనివాసరావు, వేజండ్ల సింగయ్య, నల్లూరి నరసింహారావు, పరిటాల కోటేశ్వరరావు, ఆర్ వెంకటరావు, ఉప్పుటూరి ప్రకాశరావు, పమిడి నాగేశ్వరరావు, డాక్టర్ కంచర్ల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొహర్రం వేడుకలు












(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జూన్ 26)

మండలంలోని తుమ్మల చెరువు గ్రామం లో వెలసి యున్న హజరత్ ఖాసీం స్వాముల మొహర్రం వేడుకలు పశ్చిమప్రాంతంలో ప్రసిద్ధిగాంచినవని పాఠకులకు విధితమే. ఈ గ్రామంతో పాటు మండల కేంద్రమైన తర్లుపాడులో మూడు చోట్ల చావిడీలలో పీర్లపండుగ వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. అలాగే కలుజువ్వలపాడు, గానుగపెంట, గోరు గుంతలపాడు, గొల్లపల్లి గ్రామాలలో శుక్రవారం మొహర్రం వేడుకలు అంగరంగ వైభవంగా పీర్లు పురవీధులలో సంబంధిత ముస్లిం పెద్దలతో సాంప్రదాయబద్ధంగా జన సందోహం మధ్య ఊరేగింపు కార్యక్రమాలను ఆనందోత్సాహాలతో, డప్పులతో, డీజే పాటలతో గ్రామాల్లో మార్మోగుతూ ఊరేగింపు కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలలో మార్కాపురం నియోజకవర్గ కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు, ఆయన తనయుడు అన్నా కృష్ణచైతన్య, మండల ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డిలు, మండల మాజీ ఎంపీపీ గాయం శ్రీనివాసరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, తర్లుపాడు టౌన్ అధ్యక్షుడు కోలగట్ల వెంకటేశ్వరరెడ్డి, వి బాలయ్య, నాయకులు తుమ్మలచెరువు, తర్లుపాడు కార్యక్రమాలలో పాల్గొని దేవుని ఆశీస్సులు పొందారు. ఆయా గ్రామాల పీర్లచావిడి వద్ద నుండి గ్రామ శివారులలో ఉన్న ఈద్గాల వద్దకు వెళ్లి జల్దిలో కలపడం జరిగింది. అనంతరం తిరుగు ప్రయాణంలో భక్తులందరూ దేవుని స్మరిస్తూ, నినాదాలు చేసుకుంటూ గ్రామ చావిడిలలోని పెట్టెలలో పేర్లను భద్రపరిచారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని ప్రజలు వినూత్నమైన వేషధారణలతో ప్రజలను ఆనందపరుస్తూ, ఆకట్టుకున్నారు. ఈ వేడుకలను తిలకించేందుకు సుదూర ప్రాంతాలైన హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, కర్నూలు, నంద్యాల, కనిగిరి, చెన్నై, బెంగుళూరు తదితర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఖాసీం స్వాముల మొక్కులు తీర్చుకొని, దేవుని ఆశీర్వాదాలు పుచ్చుకుంటారు. ఈ కార్యక్రమాలను తిలకించేందుకు కుల, మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ కనుక కుటుంబసమేతంగా బయలు దేరి ఈ కార్యక్రమాలను విజయవంతం చేశారు.

### సూర్య శ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా

## విద్యార్థి కాలేజీ ఫీజు కి ఆర్థిక సహాయం అందజేత




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 26)

పేదరికంలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ సూర్య శ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ మరోసారి తన ఉదారతను చాటుకుంది. నెల్లూరులోని దర్గామెట్ట కి చెందిన కొనిజేటి బాలాజీ ఒక షాపులో గుమస్తాగా చేస్తున్నారు. వారి కుమార్తె కొనిజేటి పూజ ప్రభుత్వ స్కూల్లో చదువుకుంటూ 10వ తరగతిలో 600 కి 564 సాధించింది పూజ కాలేజీ ఫీజు నిమిత్తం ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాష రూ.38,000 ఆర్థిక సహాయాన్ని స్వయంగా అందజేశారు. ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాష మాట్లాడుతూ "కొణిజేటి బాలాజీ కుటుంబ ఇబ్బందులను మా దృష్టికి తీసుకురాగానే వారి పరిస్థితిని పూర్తిగా పరిశీలించి ఈ సహాయాన్ని అందించాము. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడమే మా ట్రస్ట్ ప్రధాన లక్ష్యం" అని తెలిపారు. లబ్ధిదారులు మాట్లాడుతూ మేము తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సర్దార్ భాష స్పందించి అందించిన ఈ సాయం మరువలేనిదన్నారు. మా కుమార్తె చదువు సజావుగా జరగడానికి సహకరించిన సర్దార్ భాషకి, సూర్య శ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు అని వారు తెలిపారు.

# ఫిన్ ల్యాండ్ పర్యటనకు పాకల ఉపాధ్యాయులు గుంటగాని భాస్కరరావు ఎంపిక




(షణ్ముఖ వెలుగు, కొండపి, జూన్ 26)

రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన టీచర్లకు అంతర్జాతీయ శిక్షణ లక్ష్యంలో భాగంగా సింగరాయకొండ మండలం పాకల హైస్కూల్ కు చెందిన స్కూల్ అసిస్టెంట్ (హిందీ) గుంటగాని భాస్కరరావు ఫిన్ ల్యాండ్‌కు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో అమరావతిలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో భాస్కర రావు పాల్గొన్నారు, ఫిన్ ల్యాండ్ పంపుతున్న 26 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు మూడు దశల్లో అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఇవ్వనున్నట్లు సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్ రావు శిక్షణ శిబిరంలో తెలిపారు, ఫిన్ ల్యాండ్ వెళ్ళిందుకు ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు విజయవాడలో ఇటీవల ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్ డెవలప్మెంట్ పోగ్రామును నిర్వహించారు. మొదట దశలో విజయవాడలో తుర్కు విశ్వవిద్యాలయం సాంకేతిక నిపుణులతో శిక్షణ ఇప్పించారు, రెండవ దశలో ఆగస్టు 17 నుండి 26 వరకు ఉపాధ్యాయులకు ఫిన్లాండ్లో నీ తుర్కు,రౌమ నగరాల్లో పర్యటించి అక్కడ బోధన విద్య విధానాలను పరిశీలిస్తారు. మూడవ దశలో పాఠశాలల్లో అమలుపరిచే ప్రాజెక్టుల కోసం యూనివర్సిటీ ఆఫ్ తుర్కు ప్రొఫెసర్లు ఆన్‌లైన్‌లో పర్యవేక్షిస్తారు. టీచర్లకు మార్గదర్శనం చేస్తారని ఎస్‌పిడి వెల్లడించారు. గుంటగాని భాస్కర






రావుకు ఈ అవకాశాన్ని కల్పించిన ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రకాశం విద్యాశాఖాధికారి, జిల్లా ఇన్చార్జి డిప్యూటీ డిఈఓ ఇవి రంగయ్య, తాను పనిచేస్తున్న జడ్పీహెచ్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, సహచర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్లనే ఇక్కడ వరకు రాగలిగానని భాస్కరరావు సంతోషం వ్యక్తపరిచారు. ఈ శిక్షణ లక్ష్యాలను నూటికి నూరు శాతం సాధించే దశగా కృషి చేస్తానని భాస్కరరావు తెలిపారు.

# బద్వేల్‌లో వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

### ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన అడ్వకేట్ త్రివిక్రమ్ సింగ్

### జూలై 7 నుండి 12 వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జూన్ 26)

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధవటం రోడ్డు, సుమిత్రానగర్‌లో కొలువై ఉన్న శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో జూలై 7 నుండి 12 వరకు స్వామివారి ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సర్వం సిద్ధం చేసింది. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయాన్ని సందర్శించిన సీనియర్ అడ్వకేట్, ఆలయ గౌరవ సలహాదారులు త్రివిక్రమ్ సింగ్, ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు.

బ్రహ్మోత్సవాల కార్యక్రమాల వివరాలు : ఆలయ అర్చకులు శ్రీ వీరే–శాచార్యులు, టి.టి.డి. వేద పండితుల ఆచార్యత్వంలో ఈ ఉత్సవాలు జరగనున్నాయి. జూలై 7 (మంగళ)సాయంత్రం 5 గంటలకు అంకురార్పణ, గరుడ పట అధివాసము. జూలై 8 (బుధ)మహా కుంభారాధన, తదితర కార్యక్రమాలుశేష వాహన సేవ. జూలై 9 (గురు)లక్ష్మీ నారాయణ హోమంహనుమత్ వాహన సేవ. జూలై 10 (శుక్ర)స్వామివారి కళ్యాణోత్సవం,గరుడ వాహన సేవ. జూలై 11 (శని)లక్ష్మీ హయగ్రీవ హోమంపల్లకీ సేవ. జూలై 12 (ఆది) చక్రస్నానం, పుష్పయాగం, మహా పూర్ణాహుతి కార్యక్రమం కలదన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వెంకటరమణ, త్రివిక్రమ్ సింగ్ మాట్లాడుతూ భక్తులందరూ ఈ బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. పుష్పయాగం కోసం భక్తులు తమ శక్తికొద్దీ పుష్పాలను సమర్పించుకోవచ్చని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గొడిసిపాటి అంకయ్య, చీదర్ల రమణయ్య, మాలే పెంచల్‌రెడ్డి, తాతనబోయిన వెంకటసుబ్బయ్య, మడపూర్ వెంకట రమణ, వల్లం కొండు అనిత్, బందారు సురేష్ బాబు, పత్తి హరీష్, దాస సతీష్, ఇతర కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పీర్ల మిలాఖత్ కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 26)

మొహరం షహదత్ సందర్భంగా స్థానిక అమ్మవారిశాల వద్ద ప్రధాన రహదారి పై తూర్పుపాలెం, మసీదు తోట, పీర్ల మిలాఖత్ కార్యక్రమం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. తొలుత విశ్వనాధపురం, మసీద్‌తోట, తూర్పుపాలెంల పీర్లు మేళ తాళాలతో, డబ్బు వాయిద్యాలతో పట్టణ పురవీధుల్లో ఊరేగిస్తూ స్థానిక అమ్మవారి శాల వద్దకు చేరుకున్నాయి. అనంతరం ఆయా పీర్లు సలాం అందుకున్నాయి. పీర్ల మిలాఖత్ సందర్భంగా కుల మతాలకు అతీతంగా వేలాదిమంది పాల్గొని పీర్లపై తమలపాకులు, మరమరాలు వేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం విషాదంతో అల్విదా పాడుకుంటూ పీర్లను స్నానం నిమిత్తం స్థానిక పెద్ద మసీదు వద్ద ఉన్న భావి వద్దకు తరలించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ సూరెడ్డి రాజేష్ తమ సిబ్బందితో కలిసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.





# యువత మత్తు పదార్థాల బారిన పడరాదు

### స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 26)




మాదకద్రవ్యాల వల్ల వ్యక్తి ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తుకు కూడా ప్రమాదకరమని స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ అన్నారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి పౌరుడు బాధ్యతగా భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దినోత్సవం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పామూరు మమ్మీ డాడీ సెంటర్లో అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. ఈ సందర్భంగా స్వయంకృషి సేవాసంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ గంజాయి, కొకైన్, హెరాయిన్ వంటివి ఒకసారి డ్రగ్స్ వ్యసనానికి బానిసైతే జీవిత లక్ష్యాలు, విలువలు, కుటుంబ బంధాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రతి విద్యార్థి డ్రగ్స్‌కు 'నో' చెప్పడమే కాకుండా తన స్నేహితులను కూడా ఈ దుష్ప్రవర్తన నుంచి దూరంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల విక్రయాలు లేదా అక్రమ రవాణాపై సమాచారం తెలిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సిద్దయ్య, క్రిష్ణ, వెంకటరెడ్డి, ప్రసాదు, మాజీ వార్డు సభ్యులు నీరుకట్టు రసూల్, మాచర్ల రహిమాన్, సుభాని, తదితరులు పాల్గొన్నారు.







On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com